COROMANDEL AGRO PRODUCTS AND OILS LIMITED.,
Factory and Admn. Office : Door No. 5/01, Main Road, JANDRAPET – 523 165, CHIRALA, Bapatla District, A.P.
GST No.37AAACC7844H1ZJ **Phone : 9849986021, 9291463506**
E-mail : capol@capol.in, Website : capol.in
CIN. No. L15143AP1975PLC120139

14.07.2026

The Dy. General Manager,
Bombay Stock Exchange Ltd.,
MUMBAI – 400 001.

SCRIP CODE: CORAGRO
SCRIP NAME: 507543

Dear Sirs,

Sub: Intimation as per regulation 30 of the SEBI (LODR) Regulations, 2015 on Publication of News-paper Advertisement regarding 50th AGM Notice along with e-voting instructions and book closure dates.

We hereby informing you that the Company has published a Notice informing the details of 50th Annual General Meeting of the Company (which will be held on 08th August, 2026, at 11.30 A.M. at CAPOL, 5/01, Main Road, Jandrapeta-523165, Chirala Mandal, Bapatla District, Andhra Pradesh) in two news papers i.e., Business Standard and Andhra Prabha dated 14th July, 2026.

Please take the above intimation on your records.

Thanking you,

Yours faithfully,
For COROMANDEL AGRO PRODUCTS & OILS LTD.,

Radha Rani Singhal

Digitally signed by Radha Rani Singhal
Date: 2026.07.14 15:08:13 +05'30'

(RADHA RANI SINGHAL)
COMPANY SECRETARY& COMPLIANCE OFFICER

Membership No. A68523

COROMANDEL AGRO PRODUCTS AND OILS LIMITED

Factory and Admn. Office : Door No. 5/01, Main Road, JANDRAPET-523 165, CHIRALA, Bapatla District, A.P. Phone : 9849986021, 9291463506.
E-mail : capol@capol.in, Website : capol.in, CIN. No. L15143AP1975PLC120139

NOTICE OF THE 50th ANNUAL GENERAL MEETING, E-VOTING INFORMATION, BOOK CLOSURE & RECORD DATE

Notice is hereby given that the 50th Annual General Meeting (AGM) of Coromandel Agro Products & Oils Limited will be held on Saturday 8th August, 2026 at 11.30 A.M. at CAPOL, 5/01, Main Road, Jandrapeta-523165, Chirala Mandal, Bapatla District, Andhra Pradesh.

Notice of the Meeting setting out the Resolutions proposed to be transacted there at and the Audited financial statements for the year ended at March 31, 2026, Auditors' Report and Report of the Board of Directors for the year ended on that date, Annual report have also been dispatched to the Members as on cut-off date through prescribed mode to their respective registered address. Notice and the same are also available at the Company's website www.capol.in and said documents are also available for inspection at the registered office of the Company on all working days during the business hours up to the date of Annual General Meeting. The Company has completed dispatch of Annual Report through emails and Physical copies along with a letter providing the web-link of Annual report path in prescribed mode on, 14th July, 2026.

Pursuant to the provisions of Section 108 of the Companies Act, 2013 read with Rule 20 of the Companies (Management and Administration) Rules, 2014, your Company is pleased to provide remote e-voting facility to its Members to exercise their right to vote on the Resolutions proposed to be transacted at the 50th Annual General Meeting. The Company has arranged remote e-voting facility through Big Share Services Pvt. Ltd., e voting system. Members holding shares either in physical form or in dematerialized form, as on the cut- off date of August 01, 2026, may cast their vote electronically on the following Ordinary/ Special Business (es) which was set out in the Notice of the 50th AGM through electronic voting system of Big Share Services Pvt. Ltd., 1. To Adopt Financial statements for the F.Y 2025-26 and reports of auditor's and directors thereon (Ordinary Resolution) 2. To appoint a Director in place of Mr. Meadem Sekhar (DIN-02051004) who retires by rotation and being eligible, offers himself for re-appointment. (Ordinary Resolution) 3. To declare a Final Dividend of Rs.1.50 per equity share of the face value of Rs.10/- each (15%) (Ordinary Resolution) 4. To approve cost Auditor's Remuneration for F.Y 2026-27 (Ordinary Resolution) .

The detailed procedure of e-voting mentioned in Notice of Meeting available at Company's website www.capol.in.The shareholders who have acquired shares and become members of the Company after the date of dispatch of notice and continues to be members on the cut-off date may obtain the log-in Id and password from the Company. The e-voting period commences from 05.08.2026 (09.00 A.M.) and ends on 07.08.2026 (05.00 P.M.). During this period shareholders of the Company holding shares either in physical form or in dematerialized form, as on the cut-off date 01.08.2026, may cast their vote electronically or voting at the Annual General Meeting

in the manner and process set out herein above. The e-voting module shall be disabled for voting there after. Further the Members who have casted their vote electronically may participate in the Annual General Meeting but shall not vote by way of poll, if held at the meeting. The members who have not availed e-voting facility may cast their vote at the Annual General Meeting by ballot. Members who cast their vote through remote e-voting may attend the Meeting but shall not be entitled to cast their vote again. A person whose name is recorded in the register of members or in the register of beneficial owners maintained by the depositories as on cut-off date only shall be entitled to avail the facility of remote e-voting as well as voting in the general meeting .The Board of Directors of the Company has appointed Mr .K. Srinivasa Rao, Partner of M/s. K. Srinivasa Rao & Co., Practicing Company Secretaries Guntur, as scrutinizer to scrutinize the e-voting process in fair and transparent manner.

Request for shareholders: In order to receive the Notice and Annual Report, Members are requested to register / update their e-mail addresses as well as their bank account mandates with the Registrar and Share Transfer Agent ("RTA) for receipt of Dividends since payment of dividends shall be processed in electronic mode only for any details visit Company's website www.capol.in. For any grievance/queries relating to voting by electronic means, shareholders are requested to contact M/s Big Share Services Pvt. Ltd., at mail bsshyd@bigshareonline.com , Ph.No. 040-40144582.

Notice of Book Closure & Record date for Dividend: Pursuant to Section 91 of the Companies Act, 2013 and rules made there under read with Regulation 42 of the SEBI(LODR) Regulations,2015, the Register of Members and Share Transfer Books of the company will remain closed from 02-08-2026 to 08-08-2026 (both days inclusive) for the purpose of the 50th Annual General Meeting and payment of Final Dividend. 01-08-2026 was fixed as record date for payment of Final Dividend for the Financial Year ended March 31, 2026, if approved at the AGM.

For Coromandel Agro Products & Oils Ltd
Sd/-
Place : Jandrapet, Chirala
Dated : 14-07-2026
Meadem Sekhar (DIN: 02051004)
Whole time Director & CEO

insecticides (INDIA) LIMITED

Regd. Office: 401-402, Lusa Tower, Azadpur Commercial Complex, Delhi - 110033
CIN:L65991DL1996PLC083909 II Website : www.insecticidesindia.com
Tel No: - 011-27679700-05 II E-mail: investor@insecticidesindia.com

INFORMATION REGARDING 29th ANNUAL GENERAL MEETING

Notice is hereby given that the 29th Annual General Meeting ("AGM") of Insecticides (India) Limited ("the Company") will be held on Wednesday, August 12, 2026 at 03.00 P.M (IST) through Video Conferencing ("VC") / other Audio-Visual mean ("OAVM"), in compliance with all applicable provisions of the Companies Act, 2013 and Rules made thereunder and SEBI (Listing Obligations & Disclosure Requirements) Regulations, 2015 ('Listing Regulations') read with General Circular No. 03/2025 dated September 22, 2025, issued by the Ministry of Corporate Affairs (MCA) and the Circulars issued from time to time by Securities and Exchange Board of India (SEBI) (hereinafter collectively referred to as "the Circulars"), to transact the businesses as set out in the Notice calling the AGM.

In accordance with the abovementioned circulars, the company will be sending the electronic copies of the Notice of the 29th AGM along with link of Annual Report 2025-2026 to all the Members through electronic mode whose name appears in the Register of Members as on July 10, 2026 and whose e-mail address are registered with the Company/Depositories/RTA. The Company is also sending a letter to members whose e-mail address is not registered with the Company/ Depository Participant providing the exact web-link of Company's website from where the Annual Report for financial year 2025-26 can be accessed. Members may note that Annual Report 2025-2026 containing Notice of 29th AGM will also available on the website of the Company www.insecticidesindia.com and website of stock exchanges i.e. BSE Limited at www.bseindia.com and National Stock Exchange of India Limited at www.nseindia.com and Central Depository Services (India) Limited (CDSL) at www.evotingindia.com.

Members will have an opportunity to cast their votes remotely on the businesses as may be set forth in the Notice of the AGM through E-voting system. Detailed instructions pertaining to (a) remote e-voting before the AGM, (b) e-voting on the day of the AGM and (c) attending the AGM through VC/OAM will be provided in the Notice of the AGM

Manner of registering/updating email addresses by the Members is given below:

- Physical Holding- please provide necessary details like Folio No., Name of shareholder, scanned copy of the share certificate (front and back), PAN (self -attested scanned copy of PAN card), AADHAR (self-attested scanned copy of Aadhar Card) by e-mail to Company at investor@insecticidesindia.com /RTA email id at rameshk1@alankit.com.
- Demat Holding- Register/ update your email addresses with the relevant Depository Participants.

Manner of casting votes(s) through e-voting is given below:

- The manner of voting remotely ("remote e-voting") by members holding share in demat mode, physical mode and for members who have not registered their email addresses will be provided in the Notice of AGM. The details will also be available on the website of the Company at www.insecticidesindia.com.
- The facility for voting through electronic means will also be made available at the AGM and Members attending the AGM who have not cast their votes by remote e-voting will also be able to vote at the AGM.
- The login credentials for casting votes through e-voting shall be made available to the members through email. Members who do not receive email or whose email addresses are not registered with the Company /Depository Participant(s), may generate login credentials by following instructions given in the Notes to Notice of AGM.
- The same login credentials may also be used for attending the AGM through VC/OAVM.

For details relating to attending AGM & remote e-voting, please refer to the Notice of the AGM, in case of any queries regarding attending AGM & e-voting by electronic means, please refer to the Frequently Asked Questions ("FAQs") and e-voting manual available at www.evotingindia.com, under help section or write an e-mail to helpdesk.evoting@cdslindia.com or contact Shri Rakesh Dalvi, Sr. Manager, Central Depository Services (India) Limited (CDSL), A Wing, 25th Floor, Marathon Futurex, Mafatlal Mill Compounds, N M Joshi Marg, Lower Parel (East), Mumbai – 400013 or call on CDSL's toll free no. 1800 21 09911.

For Insecticides (India) Limited
Sd/-
Date: 13/07/2026
Place: Delhi
Sandeep Kumar
Company Secretary & CCO

AXIS BANK LIMITED

Retail Lending and Payment Group (Local Office/Branch): Axis Bank Limited, Door No 16-6-238, Ground floor, 2nd Street, Srinivasa Agraharam, Nellore, Andhra Pradesh-524001.

POSSESSION NOTICE UNDER RULE 8 (1) (For Immovable Property)

WHEREAS the Authorized Officer of the **Axis Bank Ltd** (Formerly known as UTI Bank Ltd.), having its Registered Office: "TRISHUL", Opp Samartheswar Temple, Near Law, Garden, Ellisbridge, Ahmedabad- 380006, among other places its Branch office at **Retail Lending and Payment Group (Local Office/Branch): Axis Bank Limited, Door No. 16-6-238, Ground floor, 2nd Street, Srinivasa Agraharam, Nellore, Andhra Pradesh-524001,** under the Securitisation and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act, 2002 and in exercise of the powers conferred under section 13(12) read with Rule 3 of the Security Interest (Enforcement) Rules, 2002 issued a **Demand Notice** under Section 13(2) of SARFAESI Act calling upon the borrower / guarantors / Mortgagors:-

Sl. No	Name of the Applicant / Co - Applicant Gurantors and Address	Liability in Rs	Properties offered Equitable Mortgage and Date of Possession
1	**1. Mr. Veera Sesha Chalapathi Rao S/O. Suryanarayana,** D.No: 5-168, Mahalakshmi Temple, Veera Vari Meraka, Sakhinetipalli, East Godavari - 533251. **2. Mrs. Veera Anantha Laxmi, W/O. Suryanarayana,** D.No: 5-168, Mahalakshmi Temple, Veera Vari Meraka, Sakhinetipalli, East Godavari - 533251. **DEMAND NOTICE DATE:-** 10-03-2026, **Loan Account No.** 920030019981316 & 920030019981332	**Rs. 28,67,702/-** (Rupees Twenty Eight Lakhs Sixty Seven Thousand Seven Hundred and Two Only)	All That Part And Parcel Of The Residential Property Situated At East Godavari District, Malikipuram Sub Registry, Vuyyuru Vari Meraka Gramapanchayath Area Limits, Antarvedipalem Village Taluk, Sy.No:522/9, Bearing D.No: 5-136, In An Extent Of 1.34 Cents , In Which Ac.0.25 Cents Or 1210 Sq.Yards, Stands In The Name Of Mr. Veera Sesha Chalapathi Rao & Mrs. Veera Anantha Lakshmi, Vide Doc No:2133.1989 Dt:24.07.1989, At Sro Of Malikipuram And Is Bounded By : **Boundaries:** East: Land Sold By Veera Visweswara Rao, South: Government Punth, West: Land Belongs To Chikkala Sankarayya And Others, North: Land Belongs To Mutyala Yugendra Rao. Within The Above Boundaries In An Extent Of Ac.0.25 Cents Or 1210 Sq. Yards, With Ground Floor With A Total Built Up Area 712.68 Sq Fts, Total Carpet Area 720.07 Sq.Fts And Total Saleable Area 712.68 Sq.Fts With Rcc Constructions Thereon, With All Amenities And Easement Rights Thereon. **Symbolic Possession:- 09/07/2026**
2	**1. Mr. Sadanala Venkanna, S/O. Subramanyam,** D.No:2-99, Lakkavaram, Near Care Hospital, Malikipuram, East Godavari - 533254. **2. Mrs. Sadanala Satyavathi W/O. Sadanala Venkanna,** D.No: 2-99, Lakkavaram, Near Care Hospital, Malikipuram, East Godavari - 533254. **DEMAND NOTICE DATE:-** 10-03-2026, **Loan Account No.** 920030066428897 & 920030066428929	**Rs. 20,59,523/-** (Rupees Twenty Lakhs Fifty Nine Thousand Five Hundred and Twenty Three Only)	All That Part And Parcel Of The Residential Property Situated At East Godavari District, Malikipuram Sub Registrar, Malikipuram Gramapanchayati, Malikipuram Mandal, Lakkavaram Village, An Extent Of Ac. 0.09 Cents Situated In Sy.No:109/1 And Extent Of Ac.0.03 ½ Cents Situated In Sy.No:110/1 Bearing D.No:2-176, In An Total Extent Of 605 Sq.Yds, Stands In The Name Of Mr. Sadanala Venkanna, Vide Doc No:2648/2006, Dt:18.11.2006, At Sro Of Malikipuram And Is Bounded By: **Boundaries:** East: Wall Of Rudraraju Narasimha Raju, South: Site Of "B" Schedule, West: Panchayati Road, North: Land Of Sadanala Surya Narayana. Within The Above Boundaries In An Extent Of 605 Sq.Yds With Ground Floor And First Floor With A Total Built Up Area 1340.97 Sq Fts, Total Carpet Area 1161 Sq.Fts And Total Saleable Area 1104.81 Sq.Fts Rcc Constructions Thereon, With All Amenities And Easement Rights Thereon. **Symbolic Possession:- 09/07/2026**

DATE: 14.07.2026
PLACE: ANDHRA PRADESH
SD/- AUTHORIZED OFFICER
AXIS BANK LIMITED

OMKARA ASSETS RECONSTRUCTION PRIVATE LIMITED

Regd. Office at 9, M.P Nagar, 1st Street, Kongu Nagar Extn, Tirupur-641607
Corporate Office: Kohinoor Square, 47th Floor, N.C Kelkar Marg, R.G. Gadkari Chowk, Dadar(W), Mumbai 400028 Tel: 022-69231111

APPENDIX-IV Rule 8 (1) **POSSESSION NOTICE (For immovable property)**

Whereas, The undersigned being the Authorized Officer of Omkara Assets Reconstruction Pvt Ltd. (OARPL) a Company incorporated under the provisions of the Companies Act, 1956, and duly registered with Reserve Bank of India (RBI) as an Asset Reconstruction Company under Section 3 of the Securitisation And Reconstruction of Financial Assets And Enforcement Of Security Interest Act, 2002 (54 of 2002) ("The SARFAESI Act, 2002"), having CIN No U67100TZ2014PTC020363 and its registered office at 9, M.P Nagar, 1st Street, Kongu Nagar Extn, Tirupur 641607 and Corporate office at Kohinoor Square, 47th Floor, N. C. Kelkar Marg, R. G. Gadkari Chowk, Dadar (West), Mumbai - 400028, acting in its capacity as trustee of Omkara **PS26/2024-25** Trust has acquired all rights, titles & interest of the entire outstanding of **IRAGARAJU DHANUNJAIAH (Borrower) and IRAGARAJU SUNITHA (Co-applicant/ Mortgagor/Guarantors)** along with the underlying securities from SBFC Finance Limited (hereinafter referred to as the assignor financial institution) under section 5 of Securitisation and Reconstruction of Financial Asset and Enforcement of Security Interest Act, 2002 vide Assignment Agreement dated **27.03.2025**

And whereas, Authorised Officer of the assignor financial institution under the Securitisation and Reconstruction of Financial Asset and Enforcement of Security Interest Act, 2002 and in exercise of powers conferred under section 13(12) read with rule 3 of the Security Interest (Enforcement) Rules, 2002 issued demand notice dated **30/06/2025** calling upon the Borrowers/mortgagors/co-borrowers/guarantors to repay the amount mentioned in the notice aggregating to **Rs.10,27,255/- (Rupees Ten Lakh Twenty Seven Thousand Two Hundred Fifty Five Only) as on 30.06.2025** plus accrued interest/unrealized interest thereon, at the contractual rate(s) together with incidental expenses, costs, charges, etc. till the date of payment within 60 days from the date of receipt of the said notice.

The Borrower / Co-borrowers/ Guarantors having failed to repay the amount, and pursuant to the assignment agreement OARPL has stepped into the shoes of assignor financial institution and has becomes entitled to recover entire outstanding dues and enforce the security. The Authorized Officer of **Omkara Assets Reconstruction Private Limited,** duly appointment under sub section (12) of section 13 of the SARFAESI ACT 2002 has taken Possession of the property as described herein below in exercise of powers conferred upon him under sub-section (4) of Section 13 of the Act, read with rule 8 of the Security Interest (Enforcement) rules, 2002 on this **8th day of July year 2026.**

The Borrowers in particular and the public in general is hereby cautioned not to deal with the property and any dealings with such property will be subject to the charge of the Omkara Assets Reconstruction Pvt Ltd acting in its capacity as trustee of **Omkara PS26/2024-25 Trust,** having corporate office at Kohinoor Square, 47th Floor, N. C. Kelkar Marg, R. G. Gadkari Chowk, Dadar (West), Mumbai - 400028 for an amount of **Rs. 10,27,255/- (Rupees Ten Lakh Twenty Seven Thousand Two Hundred Fifty Five Only) as on 30.06.2025** plus accrued interest/unrealized interest thereon, at the contractual rate(s) together with incidental expenses, costs, charges, etc.

The borrower's /co-borrower's/ guarantors/mortgagors' attention is invited to the provisions of sub-Section 8 of Section 13 of the Act, in respect of time available, to redeem the secured assets.

The details of the assets /properties hypothecated/assigned/charged/mortgaged to OARPL in the above account & whose possession has taken given hereunder:

DESCRIPTION OF THE IMMOVABLE PROPERTY

S.P.S.R Nellore District, Nellore Registration District, Indukurpet Sub-Registar Office, Thotapalli Gudur Mandal, Mungaladoruvu Gram Panchayat, and Village, Sy.No. 18-8, in it 18 ankanams or 144 sq.yards of site, in it Assessment No. 26 of R.C.C. Roofed House, A.C.C. Sheets Bathroom, etc., **Bounded by:** East :House of Iragaraju Surendra Kumar, South: House of Iragaraju Bala Krishna, West :House of Iragaraju Balaiah, North: Nellore- Koduru R & B Road

(Authorised Officer)
Date: 08.07.2026
Place: Andhra Pradesh
For Omkara Assets Reconstruction Pvt Ltd
(Acting as a Trustee of Omkara PS26/2024-25 Trust)

— TENDER CARE —

— Advertorial

A NEW SENTINEL FOR THE SEAS: INS MAHENDRAGIRI COMMISSIONED INTO THE INDIAN NAVY

In a landmark moment for India's maritime security and indigenous defence capabilities, INS Mahendragiri, an advanced stealth frigate constructed by Mazagon Dock Shipbuilders Limited (MDL), was formally commissioned into the Indian Navy at Visakhapatnam on Saturday, 11 July 2026. The commissioning ceremony was graced by the Hon'ble Raksha Mantri, Shri Rajnath Singh, marking yet another proud milestone in India's journey towards Atmanirbharta in Defence and the Government of India's vision of building a self-reliant defence ecosystem.

A Flagship of Indigenous Naval Engineering

Designed and built under Project 17A, INS Mahendragiri is the fourth ship of Nilgiri class stealth frigates built by MDL and represents a major leap forward in indigenous naval engineering. The basic design of the ship was developed by the Indian Navy's in-house design organisation, the Warship Design Bureau (WDB), while the detailed design and construction were undertaken by MDL, Mumbai. Every stage of construction was closely supervised by the Warship Overseeing Team (Mumbai), ensuring uncompromising adherence to the most stringent naval standards and quality benchmarks.

Power, Stealth and Combat Superiority : Measuring 149 metres in length and 17.8 metres in breadth, with a displacement of approximately 6,400 tonnes, INS Mahendragiri is powered by a sophisticated Combined Diesel or Gas (CODOG) propulsion system comprising two Gas Turbines and two Main Diesel Engines, enabling the ship to achieve speeds exceeding 28 knots at design displacement.

LIC HOUSING FINANCE HONOURED AS 'BEST HOUSING FINANCE COMPANY' BY NATIONAL HOUSING BANK

LIC Housing Finance Limited has been honoured with the prestigious 'Best Housing Finance Company' award by the National Housing Bank (NHB) for the second consecutive year. The prestigious recognition was presented on July 9, 2026 on the occasion of the 39th Foundation Day of National Housing Bank. and was received by Shri. Tribhuwan Adhikari, Managing Director & Chief Executive Officer, who was accompanied by Shri Sandeep Kumar, Chief Operating Officer, and other senior officials of the Company.

Receiving the award, Shri Tribhuwan Adhikari, Managing Director & Chief Executive Officer, LIC Housing Finance Limited, said "We are honoured to receive this recognition from the National Housing Bank. This award reflects the unwavering trust of our customers, the continued support of our stakeholders, and the dedication of our employees across the country. At LIC Housing Finance, we continue to evolve and remain focused on strengthening our capabilities, embracing innovation, and delivering long-term value to our customers.

BOI-VISIT OF MD & CEO SHRI RAJNEESH KARNATAK TO CHENNAI ON 10.07.2026

Bank of India reported a total business mix of ₹16.98 lakh crore as on 31 March 2026, with a network of over 5,535 branches and a workforce exceeding 51,010. The Bank also has an international presence across 15 countries, and posted a net profit of more than ₹10,527 crore for FY 2025–26. Tamil Nadu remains a key market for the Bank, with 241 branches under the Field General Manager's Office (FGMO), Chennai, supported by three Zonal Offices. During his visit to Chennai, MD & CEO Shri Rajneesh Karnatak reviewed operations at the FGMO, Zonal Office, and Large Corporate Branch. Addressing Branch Managers of the Chennai Zone at Hotel Accord Metropolitan, he outlined the Bank's business strategy and set an ambitious growth target of over 18% year-on-year for FGMO Chennai by March 2027. The Bank continues to serve customers across diverse segments including financial inclusion, NRI services, retail, agriculture, and MSME sectors. Reaffirming its commitment to social responsibility, the Bank of India Social Foundation Trust awarded scholarships worth ₹3.24 lakh to 12 meritorious students from economically weaker sections of CIPET (Chennai Institute of Petrochemicals Engineering and Technology). The felicitation ceremony, held at Hotel Accord Metropolitan, was graced by MD&CEO Shri.Rajneesh Karnatak, Field General Manager Smt. Anita Mohanty, Zonal Manager Shri Mohan Marethi, senior executives of the Bank, and officials from CIPET.The initiative underscores Bank of India's dedication to sustainable community development and its resolve to support education and empower deserving students.

EPFO INVITES APPLICATIONS FOR AMNESTY SCHEME FROM PROVIDENT FUND TRUSTS

The EPFO has invited applications from exempted Provident Fund Trusts to regularise their status under provisions of the Finance Act, 2026, the Income Tax Act, 2026, the Income Tax Act, 2025, and the Code of Social Security. The Amnesty Scheme, 2026 provides a one-time opportunity for the Trusts recognised under the Income Tax Act, 1961 to regularise their status.

Recognition under the Income Tax Act, 2025 shall be available only to Provident Funds that have obtained exemption under Section 17 of the Employees' Provident Fund and Misc. Provisions Act, 1952. The scheme applies to establishments that do not possess formal exemption from the government. The Scheme is valid for a period of six (6) months from the date of notification. For details regarding this Amnesty scheme, part C of Annexure to the Employees' Provident Fund Scheme, 2026 issued vide Gazette notification GSR 525(E) dated 29.06.2026 may be referred to. Additionally, the EPFO website may be referred to, for detailed procedure outlined in Circular, SOP etc.

OMKARA ASSETS RECONSTRUCTION PRIVATE LIMITED

Regd. Office at 9, M.P Nagar, 1st Street, Kongu Nagar Extn, Tirupur-641607
Corporate Office: Kohinoor Square, 47th Floor, N.C Kelkar Marg, R.G. Gadkari Chowk, Dadar(W), Mumbai 400028 Tel: 022-69231111

APPENDIX-IV Rule 8 (1) **POSSESSION NOTICE (For immovable property)**

Whereas, The undersigned being the Authorized Officer of Omkara Assets Reconstruction Pvt Ltd. (OARPL) a Company incorporated under the provisions of the Companies Act, 1956, and duly registered with Reserve Bank of India (RBI) as an Asset Reconstruction Company under Section 3 of the Securitisation And Reconstruction of Financial Assets And Enforcement Of Security Interest Act, 2002 (54 of 2002) ("The SARFAESI Act, 2002"), having CIN No U67100TZ2014PTC020363 and its registered office at 9, M.P Nagar, 1st Street, Kongu Nagar Extn, Tirupur 641607 and Corporate office at Kohinoor Square, 47th Floor, N. C. Kelkar Marg, R. G. Gadkari Chowk, Dadar (West), Mumbai - 400028, acting in its capacity as trustee of Omkara **PS26/2024-25** Trust has acquired all rights, titles & interest of the entire outstanding of **GUJJARLAPUDI SAMYEL (Borrower/Mortgagor) and GUJJARLAPUDI RAJANI (Co-applicant /Mortgagor/guarantors) having Loan account number PR01223748** along with the underlying securities from SBFC Finance Limited (hereinafter referred to as the assignor financial institution) under section 5 of Securitisation and Reconstruction of Financial Asset and Enforcement of Security Interest Act, 2002 vide Assignment Agreement dated **27.03.2025**

And whereas, Authorised Officer of the assignor financial institution under the Securitisation and Reconstruction of Financial Asset and Enforcement of Security Interest Act, 2002 and in exercise of powers conferred under section 13(12) read with rule 3 of the Security Interest (Enforcement) Rules, 2002 issued demand notice dated **30/06/2025** calling upon the Borrowers/mortgagors/co-borrowers/guarantors to repay the amount mentioned in the notice aggregating to **Rs.12,70,641/- (Rupees Twelve Lacs Seventy Thousand Six Hundred Forty One Only) as on 30.06.2025** plus accrued interest/unrealized interest thereon, at the contractual rate(s) together with incidental expenses, costs, charges, etc. till the date of payment within 60 days from the date of receipt of the said notice.

The Borrower / Co-borrowers/ Guarantors having failed to repay the amount, and pursuant to the assignment agreement OARPL has stepped into the shoes of assignor financial institution and has becomes entitled to recover entire outstanding dues and enforce the security. The Authorized Officer of **Omkara Assets Reconstruction Private Limited,** duly appointment under sub section (12) of section 13 of the SARFAESI ACT 2002 has taken Possession of the property as described herein below in exercise of powers conferred upon him under sub-section (4) of Section 13 of the Act, read with rule 8 of the Security Interest (Enforcement) rules, 2002 on this **7th day of July year 2026.**

The Borrowers in particular and the public in general is hereby cautioned not to deal with the property and any dealings with such property will be subject to the charge of the Omkara Assets Reconstruction Pvt Ltd acting in its capacity as trustee of Omkara **PS26/2024-25** Trust, having corporate office at Kohinoor Square, 47th Floor, N. C. Kelkar Marg, R. G. Gadkari Chowk, Dadar (West), Mumbai - 400028 for an amount of **Rs.12,70,641/- (Rupees Twelve Lacs Seventy Thousand Six Hundred Forty One Only) as on 30.06.2025** plus accrued interest/unrealized interest thereon, at the contractual rate(s) together with incidental expenses, costs, charges, etc.

The borrower's /co-borrower's/ guarantors/mortgagors' attention is invited to the provisions of sub-Section 8 of Section 13 of the Act, in respect of time available, to redeem the secured assets.

The details of the assets /properties hypothecated/assigned/charged/mortgaged to OARPL in the above account & whose possession has taken given hereunder:

DESCRIPTION OF THE IMMOVABLE PROPERTY

All the piece an parcel of the property situated at BAPATLA District, PARCHURU Registration District, PARCHURU Sub District, VEERANNAPALEM Village D. No. 273/1 out of its is an extent of 229.83 sq. yds. of site, with Door no: 4-85/1, Assessment No. 1151, of RCC Daba house isbeing **Bounded By:** East: 6 Ft Wide Road & Nandigala Yesu Ratnam Site (ft 40-00 in), South: Telagathoti Ramakrishna etc site (ft 51-06 in), West: Gujjarlapudi Dayaratnam site & Road (Ft. 40-00 in), North: Goratla Srinivasarao Warehouse Site (ft 51-06 in) Within these boundaries and extent of 228.88 sq.yds or equal to 192.25 Sq.mts of site with 422.75 sq ft Constructed with RCC daba and 250.25 Sq.ft ACC house and 250.25 Sq ft ACC letrin & bathroom with roof doors, doorways, Current Connection No 1450 1255 etc.

(Authorised Officer)
Date: 07.07.2026
Place: Andhra Pradesh
For Omkara Assets Reconstruction Pvt Ltd
(Acting as a Trustee of Omkara PS26/2024-25 Trust)

పుష్కరదారుల రిపేర్లకు.. రూ.628 కోట్లు

• శాశ్వత నిర్మాణాలపై ఆర్అండ్బీ దృష్టి

అమరావతి, ఆంధ్రప్రభ: గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని యాత్రికులకు ఇబ్బందులు లేకుండా రహదారులు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఆర్అండ్బీ శాఖ ప్రత్యేక కార్యాచరణ చేపట్టింది. ఇందుకోసం ఇతర శాఖలతో కలిసి రూ.628 కోట్లతో పనులు చేపడుతుండగా, తొలి దశలో రహదారుల విస్తరణకు రూ.580 కోట్లు కేటాయించింది. పుష్కర ఘాట్లకు వెళ్లే రహదారుల విస్తరణ, గుంతలులేని రోడ్ల నిర్మాణం, బైపాస్ రహదారులు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలకు అధికారులు ప్రాధాన్యం ఇస్తున్నారు. స్నాన ఘాట్ల వద్ద బారికేడ్లు, క్యూలైన్లు, షెడ్లు ఏర్పాటు చేయడంతో పాటు, భక్తుల కోసం టెంట్ సిటీలు, డార్మెటరీలను కూడా ఏర్పాటు చేయనున్నారు. రాజమహేంద్రవరం, కొవ్వూరు, నరసాపురం తదితర ప్రాంతాల్లో శాశ్వత ప్రాతిపదికన రహదారులు, వంతెనల విస్తరణ పనులు చేపడుతున్నారు. దేవాదాయ, నీటిపారుదల శాఖలతో సమన్వయం చేస్తూ కరకట్టలు, వంతెనలను బలోపేతం చేసి భక్తుల సురక్షిత ప్రయాణానికి చర్యలు తీసుకుంటున్నారు.

రోడ్డు ప్రమాదంపై నిజాలు వెలికితీయాలి

• సాక్ష్యాలను తారుమారు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి • ఎమ్మెల్యే కూన రవికుమార్



అమరావతి, ఆంధ్రప్రభ: శ్రీకాకుళం జిల్లాలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాద ఘటనపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయడంతో పాటు బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని టీడీపీ ఎమ్మెల్యే కూన రవికుమార్ డిమాండ్ చేశారు. సోమవారం విడుదల చేసిన వీడియో సందేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రమాదానికి సంబంధించిన సాక్ష్యాలను తారుమారు చేసే ప్రయత్నాలు జరిగాయని ఆరోపించారు. మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు కుమారుడు నడిపిన ద్విచక్రవాహనం వల్లే ప్రమాదం జరిగి నడిచి వెళ్తున్న గొర్రెల కాపరి దానయ్య మృతి చెందాడని, అనంతరం అసలు నిందితుడికి బదులుగా మరొకరిని కేసులో ఇరికించే ప్రయత్నం జరిగిందని ఆరోపించారు. ప్రమాద స్థల పరిసరాల్లోని సీసీటీవీ దృశ్యాలను పరిశీలిస్తే వాస్తవాలు బయటపడతాయని అన్నారు. ఈ ఘటనలో పోలీసులు పూర్తిస్థాయిలో దర్యాప్తు జరిపి నిజాలను ప్రజల ముందుకు తీసుకురావాలని, సాక్ష్యాలను తారుమారు చేయడానికి ప్రయత్నించిన వారిపైనా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దోషులను మాత్రమే శిక్షించాలని, నిర్దోషులను కేసుల్లో ఇరికించే ప్రయత్నాలను సహించరాదని కూన రవికుమార్ పేర్కొన్నారు.

ప్రకాశం మాజీ డీపీవో సస్పెన్షన్ కొనసాగింపు

• పంచాయతీ కార్యదర్శుల బదిలీల్లో అక్రమాలు

• తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు విధులకు దూరం

అమరావతి, ఆంధ్రప్రభ: ప్రకాశం జిల్లాలో పంచాయతీ కార్యదర్శుల సాధారణ బదిలీల సమయంలో అక్రమాలు జరిగినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న కేసులో జిల్లా పంచాయతీ మాజీ అధికారి (ఇన్చార్జి) టి. ఉషారాణిపై అమల్లో ఉన్న సస్పెన్షన్‌ను ప్రభుత్వం కొనసాగించింది. తదుపరి ఉత్తర్వులు జారీ చేసే వరకు సస్పెన్షన్‌లోనే కొనసాగించాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కాంతిలాల్ దండే సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రకాశం జిల్లాలో బదిలీలపై నిషేధం ఎత్తివేసిన సమయంలో కార్యదర్శుల బదిలీల్లో తీవ్ర అవకతవకలు జరిగాయని, విధుల నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శించారనే ఆరోపణల నేపథ్యంలో ఉషారాణిని 2024 నవంబరులో ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ఏసీబీ, శాఖాపరమైన కేసుల్లో సస్పెన్షన్‌లో ఉన్న అధికారుల వ్యవహారాలను సమీక్షించేందుకు ఏర్పాటైన కమిటీ జూన్ 24న సమావేశమై ఈ కేసును పరిశీలించింది. ప్రస్తుత పరిస్థితుల్లో ఉషారాణిపై సస్పెన్షన్‌ను కొనసాగించడమే సముచితమని కమిటీ ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. సమీక్ష కమిటీ సిఫార్సులను ఆమోదించిన ప్రభుత్వం, తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఉషారాణిని సస్పెన్షన్‌లోనే కొనసాగించాలని ఆదేశించింది.

బీఎడ్, పీఈసెట్ స్పాట్, మేనేజ్‌మెంట్ ప్రవేశాలకు పచ్చజెండా

అమరావతి, ఆంధ్రప్రభ: 2025-26 విద్యాసంవత్సరానికి బీఎడ్, ఫిజికల్ ఎడ్యుకేషన్ కోర్సుల్లో స్పాట్, మేనేజ్‌మెంట్ కోటా ప్రవేశాలకు ఉన్నత విద్యామండలి పచ్చజెండా ఊపింది. ఇందుకోసం ఈనెల 14, 15 తేదీల్లో ప్రవేశాల పోర్టల్‌ను తెరవనున్నట్లు తెలిపింది. కన్వీనర్ కోటా కౌన్సిలింగ్‌లోను, కోర్టు ఆదేశాలతో నేరుగా చేరిన వారు, ఇప్పటికే మొదటి సెమిస్టర్ పరీక్షలు రాసిన విద్యార్థుల వివరాలను ఆయా కళాశాలల యాజమాన్యాలు ఈ పోర్టల్‌లో పొందుపరచాలని ఉన్నత విద్యామండలి ఆదేశించింది.

ఆకివీడు రామాలయం కేసు విచారణ వాయిదా

• కౌంటర్ దాఖలుకు సమయం ఇచ్చిన సుప్రీం

న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ బ్యూరో: ఆకివీడులో రామాలయం నిర్మాణంపై దాఖలైన కేసు విచారణ వాయిదా పడింది. కౌంటర్ ఫైల్ చేసేందుకు తమకు సమయం కావాలని ప్రతివాదులు కోరడంతో సుప్రీం ధర్మాసనం సమయం ఇచ్చింది. పిటిషనర్ తరపున వర్చువల్ గా విచారణకు న్యాయవాది జడ శ్రవణ్ కుమార్ హాజరయ్యారు. ఆకివీడు రామాలయ నిర్మాణంపై ఇది వరకే స్టేటస్ కో ఇచ్చిన సుప్రీంకోర్టు.. విచారణను మరోసారి ఈ నెల 27కి వాయిదా వేసింది.

అందుబాటులో సీఏఎస్, డీఏఎస్ తాత్కాలిక సీనియారిటీ జాబితా

అమరావతి, ఆంధ్రప్రభ: ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమశాఖ సంచాలకుల పరిధిలో సివిల్ అసిస్టెంట్ సర్జన్లు (సీఏఎస్), డెంటల్ అసిస్టెంట్ సర్జన్ల (డీఏఎస్) తాత్కాలిక సీనియారిటీ జాబితాను అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. పీహెచ్‌సీ, డీఎమ్ఈ, ఎన్‌హెచ్ఎమ్, సెకండరీ హెల్త్ పరిధి, ప్రజారోగ్యశాఖ పరిధిలో పనిచేసేవారిని పరిగణిస్తూ వీటిలో చేర్చారు. ఈమేరకు ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమశాఖ డైరెక్టర్ కె. పద్మావతి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.

ఏఈఈ ఖాళీల భర్తీకి జులై 20 ఆఖరు

• ట్రాన్స్‌కో జేఎండీ సూర్యసాయి ప్రవీణ్ చంద్

అమరావతి, ఆంధ్రప్రభ: ఇంధన శాఖలో 629 ఏఈఈ పోస్టుల భర్తీకి విడుదల చేసిన నోటిఫికేషన్‌కు విశేష స్పందన వస్తుందని ట్రాన్స్‌కో జేఎండీ సూర్య సాయి ప్రవీణ్ చంద్ తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు సమర్పిస్తున్నారు. అయితే దరఖాస్తుల గడువు పొడిగింపుపై సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తలను నమ్మవద్దని సూచించారు. నోటిఫికేషన్‌లో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమే దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతోందని, దరఖాస్తుల సమర్పణకు జులై 20 చివరి తేదీగా నిర్ణయించినట్లు పేర్కొన్నారు. గడువులో ఎలాంటి మార్పు ఉండదన్నారు. దరఖాస్తు చేయని అర్హులైన అభ్యర్థులు చివరి తేదీ వరకు వేచి ఉండకుండా వీలైనంత త్వరగా అధికారిక వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు.

నియామక ప్రక్రియలో భాగంగా నిర్వహించనున్న కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ) కూడా నోటిఫికేషన్‌లో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమే ఆగస్టు 22 నుంచి రాత పరీక్ష ఉంటుందని జేఎండీ చెప్పారు. పరీక్ష తేదీల్లో మార్పు ఉండదన్నారు.

పాఠశాలల్లో గైడ్లు, ప్రైవేట్ మెటీరియల్ నిషేధం

అమరావతి, ఆంధ్రప్రభ: రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ యాజమాన్యాల పాఠశాలల్లో గైడ్లు, ప్రైవేట్ స్టడీ మెటీరియల్ వినియోగం పై పాఠశాల విద్యాశాఖ, ఎస్‌సీఈఆర్‌టీ నిషేధం విధించింది. గైడ్ల వినియోగంతో విద్యార్థులు జవాబులను బట్టీ పట్టడం అలవాటు చేసుకుంటున్నారు. దీని వల్ల వారిలో సహజమైన ఆలోచనా శక్తి, సమస్య పరిష్కార సామర్థ్యం, సొంతంగా వ్యక్తీకరించే సామర్థ్యం గణనీయంగా తగ్గుతోందని తెలిపింది. పాఠశాల స్థాయిలో గైడ్లు, ప్రైవేట్ మెటీరియల్ వినియోగం జరగకుండా ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షించాలని దిశానిర్దేశం చేసింది. ఎవరైనా ఉపాధ్యాయులు గైడ్లు కొనుగోలు చేయమని ప్రోత్సహించినా లేదా పాఠశాలలో అనుమతించినా చర్యలు తప్పవని హెచ్చరించింది. ఈ నిబంధనలను క్షేత్రస్థాయిలో విధిగా అమలుచేయాలని రీజనల్ జాయింట్ డైరెక్టర్లు, జిల్లా, మండల విద్యాశాఖాధికారులను పాఠశాల విద్యాశాఖ, ఎస్ సీ ఈఆర్ టీ ఆదేశించాయి.

45 బోట్లు కాలి బూడిదైతే ఎక్కడ దాక్కున్నావు జగన్

• ఏ మొహం పెట్టుకుని పరామర్శలకు వెళుతున్నావు? • మత్స్యకారుల మధ్య చిచ్చులు పెట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తే సహించం • ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజం

అమరావతి, ఆంధ్రప్రభ: జగన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో అన్ని వర్గాల ప్రజలను దారుణంగా మోసం చేసి, నట్టేట ముంచేడని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఆరోపించాడు. ఐదేళ్ల పాటు అధికారం ఇస్తే మత్స్యకారుల కడుపు కొట్టి, వాళ్ల నోటికాడి కూడు లాక్కున్న జగన్ రెడ్డి.. ఈ రోజు పెద్ద యోగ్యుడిలా పరామర్శల డ్రామాలు ఆడటం నిజంగా సిగ్గుచేటు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. విశాఖపట్నం సముద్ర తీరంలో వేటకు వెళ్లిన మత్స్యకార సోదరులు ప్రమాదానికి గురై మృత్యువాత పడటం అత్యంత బాధాకరమన్నారు. ఈ పడవ ప్రమాద ఘటన ప్రభుత్వానికి తెలిసిన మరుక్షణమే అత్యంత వేగంగా స్పందించి తక్షణ చర్యలు చేపట్టిందని గుర్తు చేశారు. సీఎం చంద్రబాబు ఆదేశాలతో నావికాదళం (నేవీ), కోస్ట్ గార్డ్ అధికారులు, అధునాతన ప్రత్యేక రెస్క్యూ పడవలను రంగంలోకి దించి గాలింపు చర్యలను ముమ్మరం చేశామన్నారు. త్రీమెన్ కమిటీ నివేదిక ప్రకారం చంద్రబాబు ఆదేశాలతో 72 గంటల వ్యవధిలోనే బాధితుల ఇళ్లకు వెళ్లి ఒక్కో కుటుంబానికి రూ.10 లక్షల చొప్పున భారీ ఆర్థిక సహాయం (ఎక్స్‌గ్రేషియా) చెక్కులను అందజేశామన్నారు. ఈదురదృష్టకర సంఘటన జరిగిన వెంటనే రాష్ట్ర హోంమంత్రి, తాను స్వయంగా బాధితుల వద్దకు వెళ్లామని, ఆ కుటుంబాలకు ధైర్యం చెప్పి, ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చామన్నారు. భారతదేశ చరిత్రలోనే ఇంత వేగంగా, ప్రమాదం జరిగిన 72 గంటల్లోనే బాధిత కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెక్కులు అందించిన ఘనత ఒక్క కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన చిన్నాను స్వయంగా పరామర్శించి కొండంత భరోసా ఇచ్చామన్నారు. ఇలా ప్రభుత్వం నుంచి అన్ని విధాలుగా బాధితులను ప్రభుత్వం ఆదుకున్నట్లు చెప్పారు. జువ్వలదిన్నె హార్బర్ లో స్థానిక మత్స్యకారులు, గ్రామ పెద్దలు సమావేశం పెట్టుకుని సమస్యను సామరస్యంగా పరిష్కరించుకుందాం అని చూస్తుంటే.. అక్కడికి వెళ్లి కులాల మధ్య చిచ్చు పెట్టాలని చూసిన దుర్మార్గుడు జగన్ అని మండిపడ్డారు.

జగన్ నైజాన్ని, శవ రాజకీయాల కుట్రలను ప్రజలంతా గమనిస్తున్నారని, మత్స్యకారులంతా అన్నదమ్ముల్లా ఐక్యంగా ఉంటారని, రాజకీయ లబ్ధి కోసం వాళ్ల మధ్య వైషమ్యాలు రేపితే చూస్తూ ఊరుకోమన్నారు. గత ఐదేళ్ల పాలనలో ఎంతమంది మత్స్యకారులకు ఎంత సాయం అందించారో బహిరంగ చర్చకు జగన్ రావాలని విసిరారు. మత్స్యకారులకు ఏ మేలు జరిగినా అది తెలుగుదేశం, కూటమి ప్రభుత్వంతోనే జరిగిందన్నారు. పరామర్శల పేరుతో వచ్చి తప్పుడు ప్రచారాలు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు.

మేము దర్యాప్తు చేయాల్సినంత కేసు కాదు..

• ఒకవేళ అప్పగిస్తే అన్నీ వసతులు కల్పించేలా ప్రభుత్వాన్ని ఆదేశించండి • సాయికృష్ణ లాకప్ డెత్ కేసులో హైకోర్టులో సీబీఐ కౌంటర్ దాఖలు

అమరావతి, ఆంధ్రప్రభ: విజయవాడకు చెందిన గాదె సాయికృష్ణ లాకప్ డెత్ కేసును మేము దర్యాప్తు చేసేంటంత కేసు కాదని, ఒకవేళ దర్యాప్తు చేయాలని ఈ కోర్టు ఆదేశిస్తే తప్పకుండా దర్యాప్తు చేపడతామని సీబీఐ హైకోర్టుకు నివేదించింది. ఈ కేసులో చోటుచేసుకున్న సంఘటనలు జాతీయ, అంతర్జాతీయలో ప్రభావం చూపేవి కావని, అందువల్ల తమ దర్యాప్తు ఎంత మాత్రం అవసరం లేదని పేర్కొంది. అయినప్పటికీ తమకు అప్పగిస్తే దర్యాప్తు సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సిబ్బందిని, సదుపాయాలను, కావాల్సిన ఇతర సహకారాన్ని అందించేలా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని సీబీఐ హైకోర్టును కోరింది. ఈమేరకు సీబీఐ విశాఖపట్నం బ్రాంచి డీఎస్పీ సంజయ్ కుమార్ సమాల్ కౌంటర్ దాఖలు చేశారు. సాయికృష్ణ లాకప్ డెత్ కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగించాలని కోరుతూ సొసైటీ ఫర్ కాన్స్టిట్యూషనల్ రైట్స్ అధ్యక్షుడు గోచిపాత శ్రీనివాసరావు హైకోర్టులో దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై విచారణ జరిపిన సీజే ధర్మాసనం పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని సిట్, సీబీఐని ఆదేశించిన విషయం తెలిసిందే. సాయికృష్ణ లాకప్ డెత్‌పై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సిట్‌ను ఏర్పాటు చేసిందని, కేంద్ర ప్రభుత్వ పరిధిలోని ఒక ప్రత్యేక దర్యాప్తు సంస్థ అయిన సీబీఐ ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వవిభాగాలు, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో జరిగే అవినీతి కేసులను, అలాగే అంతర్రాష్ట్ర లేదా అంతర్జాతీయ సంబంధాలు ఉన్న పెద్ద కేసులను మాత్రమే దర్యాప్తు చేస్తుందని, దీనికి ఉన్న వనరులు కూడా పరిమితంగా ఉంటాయని డీఎస్పీ సంజయ్ కుమార్ సమాల్ తన కౌంటర్‌లో పేర్కొన్నారు. దర్యాప్తును సీబీఐకి అప్పగిస్తూ ఆదేశిస్తే దర్యాప్తునకు అవసరమైన సహాయ, సహకారాలు, తగిన మౌలిక సదుపాయాలు కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని కౌంటర్‌లో హైకోర్టును కోరారు.

దొంగలను పట్టిస్తున్న ఆర్టీజీఎస్ కెమెరాలు

• కేసుల ఛేదనలో సీసీటీవీ ఫుటేజీ కీలకం • వాహనాల దొంగల ఆగడాలకు కళ్లెం • నాలుగు నెలల్లో 81 వాహనాల రికవరీ • మిస్సింగ్ కేసుల దర్యాప్తుల్లోనూ ఎంతో ఉపయోగం

అమరావతి, ఆంధ్రప్రభ: రాష్ట్రంలో శాంతిభద్రతల పర్యవేక్షణకు బహుళ ప్రయోజనాల ఆశిస్తూ రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున సీసీ కెమెరాలు ఏర్పాటు చేసింది. వీటిని సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్)కు అనుసంధానం చేయడం ద్వారా అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం 14,750 సీసీకెమెరాలున్నాయి. వీటిని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారితంగా పనిచేసేలా ఆర్టీజీఎస్ సీసీటీవీ 360 అనే వ్యవస్థను రూపొందించారు. ఈ వ్యవస్థ ఇప్పుడు పోలీసులకు కేసుల దర్యాప్తులో అత్యంత సహాయకారిగా, కీలక సాధనంగా మారింది. పలు కేసులు ఛేదించడంలో పోలీసులకు కావాల్సిన సాంకేతిక సహకారం అందిస్తోందనడంలో ఎలాంటి సందేహమే లేదు. ఈనెల ఒకటో తేదీ.. బాపట్ల జిల్లా చీరాలలో చిత్తు కాగితాలు ఏరుకుని జీవనం సాగించే తల్లి.. తన ఆరునెలల చంటిబిడ్డను పొత్తిళ్లలో పెట్టుకుని ఫుట్‌పాత్ మీద ఓ దుకాణం ముందు నిద్రిస్తోంది. తెల్లవారు జామున ఓ ఆగంతుకుడు ఆమె చంటిబిడ్డను ఎత్తుకెళ్లాడు. బాపట్ల పోలీసులు ఈ కేసును సవాల్‌గా తీసుకున్నారు. బిడ్డను ఎత్తుకెళ్లిన నిందితుడిని పట్టుకోవడానికి ఆర్టీజీఎస్ సీసీటీవీ 360 వ్యవస్థ సహకారం కోరారు. ఆ వ్యక్తి కదలికలను ఏఐ ఆధారిత కెమెరాల ద్వారా జల్లెడ పట్టి.. 24 గంటల్లోపే నిందితుడిని గుర్తించిన ఆర్టీజీఎస్ పోలీసులకు రియల్ టైమ్ అలెర్టులను పంపింది. అప్రమత్తమైన పోలీసులు అపహరణకు గురైన బాబును తీసుకువచ్చి తల్లికి అప్పగించారు.

గుంటూరు నగరం పట్టాభిపురం పోలీసు స్టేషన్ పరిధిలో ఇటీవలే ఒక హోండా యాక్టివా స్కూటర్‌ను దొంగలు ఎత్తుకెళ్లారు. చివరకు పోలీసులు ఆర్టీజీఎస్ సీసీటీవీ 360 వ్యవస్థ సహకారం కోరారు. పోలీసులు అందించిన ఆ వాహనం వివరాల ఆధారంగా మ్యాట్రిక్ సీసీ కెమెరాల ద్వారా వాహన కదలికలను జూన్ 17వ తేదీన గుంటూరులోని ఓ ప్రధాన కూడలి వద్ద తిరుగుతుండగా పోలీసులకు రియల్ టైమ్ అలర్టులు వచ్చాయి. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు నిందితుడిని పట్టుకుని విచారించగా ఆ స్కూటర్‌తో పాటు మొత్తం ఏడు వాహనాలు చోరీ చేసినట్లు వెల్లడించాడు.

వాహనాల దొంగల ఆటకట్టు..

రాష్ట్రంలో దొంగలు ఎక్కడ వాహనాల చోరీలకు పాల్పడినా, ఆ వాహన వివరాల ఆధారంగా చోరీకి గురైన వాహనాలను సీసీకెమెరాల ద్వారా ఆర్టీజీఎస్ గాలించి వాటి ఆచూకీ పోలీసులకు రియల్ టైమ్‌లో సమాచారం చేరవేస్తోంది. దీంతో ఈ కేసులను పరిష్కరించడం పోలీసులకు చాలా సులభంగా మారుతోంది. వాహన దొంగల పాలిట ఆర్టీజీఎస్ సీసీటీవీ 360 వ్యవస్థ ఇప్పుడు వారి ఆగడాలకు అడ్డుకట్ట వేస్తోంది.

4 నెలల్లో 80 వాహనాల స్వాధీనం..

ఆర్టీజీఎస్ సీసీటీవీ 360 అందించిన ఏఐ ఆధారిత సాంకేతిక సహకాం ద్వారా గత నాలుగు నెలల కాలంలో పోలీసులు 80కిపైగా చోరీకి గురైన వాహనాలను కనుగొని స్వాధీనం చేసుకోగలిగారు.

అదృశ్యమైన 73 మంది ఆచూకీని ఈ వ్యవస్థ కనిపెట్టగలిగింది. వివిధ కేసుల్లో నిందితులుగా ఉన్న 52 మంది నేరస్థుల ఆచూకీ కూడా కనుగొని వారిని పోలీసులు పట్టుకోవడానికి దోహదపడింది.

మిస్సింగ్ కేసుల్లోనూ..

మనుషుల అదృశ్యం కేసుల్లోనూ ఈ ఆర్టీజీఎస్ సీసీటీవీ 360 వ్యవస్థ సమర్థవంతంగా పనిచేస్తోంది. మైలవరం పోలీసు స్టేషన్ పరిధిలో నమోదైన ఒక మహిళ అదృశ్యం కేసు క్లిష్టతరంగా మారడంతో పోలీసులు ఆర్టీజీఎస్ సీసీటీవీ 360 వ్యవస్థ సహకారం అడిగారు. ఫేషియల్ రికగ్నిజేషన్ విశ్లేషణ ద్వారా ఆ మహిళ ఆచూకీని కనుగొని పోలీసులకు అలర్టులు పంపారు.

దీంతో పోలీసులు ఆమెను పట్టుకుని ఆమె కుటుంబ సభ్యులకు అప్పగించగలిగారు. అదే రోజు ఎస్.ఆర్.పేటలో ఒక బాలిక అదృశ్యమైందనే కేసు నమోదైంది. అదృశ్యమైన బాలిక ఆచూకీని అదే రోజు కొన్ని గంటల్లో కనుగొని ఆమెను ఆ కుటుంబ సభ్యులకు అప్పగించడంలో ఈ వ్యవస్థ సహకారమందించింది. రెడ్డిగూడెంలో కూడా ఇటీవలే అదృశ్యమైన ఓ వ్యక్తి ఆచూకీని ఇలాగే కనుగొనగలిగారు. అదృశ్యమైన వ్యక్తి వాహన కదలికలను కెమెరాల ద్వారా పసిగట్టి ఆయన్ను కనుగొనేలా ఈ వ్యవస్థ దోహదపడింది.

రెండో దశ జాబ్ క్యాలెండర్‌కు వేగం

• పోస్టుల భర్తీ ప్రక్రియను గడువులోగా పూర్తి • కార్యదర్శులు, శాఖాధిపతులతో సీఎస్ సాయిప్రసాద్ సమీక్ష

అమరావతి, ఆంధ్రప్రభ: రాష్ట్ర ప్రభుత్వ రెండో దశ డైరెక్ట్ రిక్రూట్మెంట్ జాబ్ క్యాలెండర్ అమలుకు సన్నాహాలను వేగవంతం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్ అధికారులను ఆదేశించారు. సచివాలయంలో సోమవారం కార్యదర్శులు, శాఖాధిపతులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పోస్టుల భర్తీ ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. రెండో దశ జాబ్ క్యాలెండర్‌లో భర్తీ చేయాల్సిన పోస్టులకు సంబంధించిన నోటిఫికేషన్లు, ఈ-హెచ్ఆర్ఎం ప్రక్రియ పూర్తి చేయడం, లోకల్ కేడర్ వ్యవస్థకు అనుగుణంగా పోస్టుల పునర్విభజన, కొత్త లోకల్ కేడర్లలో పోస్టుల కేటాయింపు, అన్ని కేడర్లలో ప్రాధాన్యత కేటగిరీల సీనియారిటీ జాబితాల తయారీ, ఉద్యోగుల కేటాయింపు, రోస్టర్ల ప్రారంభం, ఏపీపీఎస్సీతో పాటు ఇతర నియామక సంస్థలకు ఇండెంట్లు పంపించడం వంటి అంశాలపై సమావేశంలో సమగ్రంగా సమీక్షించారు.

బదిలీలు, పదోన్నతుల ప్రక్రియలో ఉద్యోగులతో స్నేహపూర్వకంగా, మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సీఎస్ సూచించారు. ఫిర్యాదులకు తావులేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. పెండింగ్‌లో ఉన్న క్రమశిక్షణా చర్యలకు సంబంధించిన కేసుల పరిష్కారానికి ఇదే సరైన సమయమని పేర్కొన్న సీఎస్, ఆరు నెలల్లోపు పరిష్కరించాల్సిన అన్ని కేసులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో సర్వీసెస్, హెచ్ఆర్ఎం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్. రావత్ రెండో దశ జాబ్ క్యాలెండర్ అమలుకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను వివరించారు. పోస్టుల నోటిఫికేషన్లు, ఈ-హెచ్ఆర్ఎం పూర్తి, లోకల్ కేడర్ పునర్వ్యవస్థీకరణ, పోస్టుల కేటాయింపు తదితర ప్రక్రియలకు సంబంధించిన టైమ్‌లైన్‌ను వెల్లడించారు. నిర్దేశిత గడువుల ప్రకారం ఉద్యోగుల కేటాయింపు సహా అన్ని చర్యలు పూర్తి చేస్తామని, అవసరమైన ప్రభుత్వ ఉత్తర్వులను త్వరలోనే జారీ చేస్తామని తెలిపారు. సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు బి.రాజశేఖర్, కృష్ణబాబు, జి.జయలక్ష్మి, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, వివిధ శాఖాధిపతులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

రథయాత్ర ఏర్పాట్లను పరిశీలించిన ఏడీసీ సీఎండీ

అమరావతి, ఆంధ్రప్రభ: రాజధాని ప్రాంతం వెంకటపాలెం గ్రామంలోని తితిదే ప్రాంగణంలో రథయాత్ర ఏర్పాట్లను అమరావతి అభివృద్ధి సంస్థ (ఏడీసీ) ఛైర్‌పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ లక్ష్మీ పార్థసారథి సోమవారం పరిశీలించారు. ఈ నెల 16న టిటిడి దేవస్థానం నుంచి ఆలయం వరకు జరగనున్న జగన్నాథుని రథయాత్ర సందర్భంగా రథాలను ఆలయ ప్రాంగణంలో నిలపడానికి వీలుగా ఏడీసీ ఇంజినీరింగ్ అధికారులు చేపడుతున్న పనులపై స్వయంగా పరిశీలించారు. రథాలు ఆలయం నుంచి బయటకు వెళ్లే మార్గాలను అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏడీసీ చీఫ్ ఇంజినీరు మోజెస్‌కుమార్ రథయాత్రకు సంబంధించి ఆలయంలో చేపడుతున్న ఏర్పాట్లను శరవేగంగా జరుగుతున్నాయని, మంగళవారం సాయంత్రానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని వివరించారు. ఈ పర్యటనలో ఏడీసీ డీఈఈ అప్పాజి, ఏఈ శివగంగాధర్ పాల్గొన్నారు.

ఎలక్ట్రానిక్ పరికరాలు, డాక్యుమెంట్లు వెనక్కి ఇచ్చేలా ఆదేశాలివ్వండి

హైకోర్టులో యూట్యూబర్ రావణ్ భార్య అనూష పిటిషన్

అమరావతి, ఆంధ్రప్రభ: తమ నుంచి స్వాధీనం చేసుకున్న ఎలక్ట్రానిక్ పరికరాలను, డాక్యుమెంట్లను తిరిగి అప్పగించేలా పోలీసులను ఆదేశించాలని కోరుతూ యూట్యూబర్ ప్రశ్న రావణ్ భార్య అనూష హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అలాగే తన కుటుంబ సభ్యులు, సిబ్బందిపై కఠిన చర్యలేవీ తీసుకోకుండా చూడాలని కోరారు. రావణ్ ఎలక్ట్రానిక్ పరికరాల్లో ఉన్న డేటాను చూడకుండా ఉండేలా వాటిని దుర్వినియోగం చేయకుండా పోలీసులను నిరోధించాలని కోరారు. తమ కుటుంబ ఫోటోలు, వీడియోలను మీడియా, సామాజిక మాధ్యమాలకు లీక్ చేయకుండా ఆదేశాలు జారీ చేయాలని అభ్యర్థించారు. తన భర్తకు సంబంధించి మార్ఫింగ్, అశ్లీల వీడియోలను సామాజిక మాధ్యమాల్లో అప్‌లోడ్ చేయకుండా, వ్యాప్తి చేయకుండా విజయవాడ సైబర్ క్రైం విభాగం పోలీసులను ఆదేశించాలని ఆమె దాఖలు చేసిన పిటిషన్‌లో కోరారు.

కన్నడ భక్తులకు ప్రథమ హారతి కుదరదు

• తిరుమల శ్రీవారి దర్శనాలపై కర్నాటక సీఎం వ్యాఖ్యలు అభ్యంతరకరం • టీటీడీ వ్యవహారాల్లో జోక్యం చేసుకునే అధికారం మరో రాష్ట్ర ప్రభుత్వానికి లేదు • టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్‌కుమార్

అమరావతి, ఆంధ్రప్రభ: తిరుమల శ్రీవారి ఆలయంలో కర్ణాటకకు చెందిన భక్తులకు ప్రత్యేకంగా ప్రథమ హారతి దర్శనం కల్పించేలా జీవో జారీ చేయాలని కర్ణాటక ముఖ్యమంత్రి డీకేశివకుమార్ చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరమని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ.. తిరుమల తిరుపతి దేవస్థానం వ్యవహారాల్లో మరో రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవడం చట్టబద్ధంగా సమంజసం కాదన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆంధ్రప్రదేశ్ హిందూ ధార్మిక, దాతృత్వ సంస్థల చట్టం-1987 ప్రకారం ఏపీ ప్రభుత్వం పర్యవేక్షణలో పనిచేసే సంస్థ అని గుర్తుచేశారు. దర్శన విధానాలు, జీవోలు, పరిపాలనా నిర్ణయాలన్నీ రాష్ట్ర ప్రభుత్వం, టీటీడీ పరిధిలోనే ఉంటాయని స్పష్టం చేశారు. కర్ణాటకలోని భక్తులకు ప్రత్యేక దర్శనాలు కల్పించేలా బెంగళూరు నుంచే జీవో ఇవ్వాలని కోరడం వెనుక ఉన్న ఆలోచన ఏమిటని ప్రశ్నించారు. అలాంటి సూచనలు చేయడానికి కర్ణాటక ముఖ్యమంత్రికి ఏ చట్టబద్ధ అధికారం ఉందన్నారు.

మైసూర్ రాజుల సంప్రదాయాన్ని వక్రీకరించొద్దు

మైసూర్ రాజవంశానికి తిరుమలతో ఉన్న చారిత్రక అనుబంధాన్ని నేటి వీఐపీ దర్శనాలు లేదా ప్రత్యేక కోటాలతో ముడిపెట్టడం సరైంది కాదని విజయ్‌కుమార్ పేర్కొన్నారు. విజయనగర సామ్రాజ్యం, మైసూర్ రాజుల కాలం నుంచి తిరుమల ఆలయానికి విశేష ఆదరణ లభించిందని, ఆ చారిత్రక సంప్రదాయంలో భాగంగానే రోజులో జరిగే తొలి హారతికి మైసూర్ మహారాజు తరఫున ఒక ప్రత్యేక ప్రతినిధి హాజరయ్యే ఆనవాయితీ కొనసాగిందన్నారు. కానీ, స్వాతంత్ర్యం అనంతరం ప్రత్యేక అధికారాలన్నింటినీ రద్దు చేశారని గుర్తు చేశారు.